క్లుప్తంగా

బడిలో ఆకుకూరల సాగు


ఆకుకూరలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

నేరడిగొండ: మాబడి తోట కార్యక్రమంలో భాగంగా మండలంలోని బుగ్గారం(బి) గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆకుకూరలు పండిస్తున్నారు. పాఠశాలలో 1 నుంచి 7వ తరగతి వరకు 100 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఆరుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తూ ఆ పాఠశాల ఆవరణలో ఆకుకూరలు సాగు చేస్తున్నారు. ఈ ఆకుకూరలను మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నారు. బుధవారం ఆకుకూరలను సేకరించారు.

నాణ్యమైన భోజనం అందించాలి


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో

తాంసి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో మోహన్ రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ భోజనం వండాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట పాఠశాల హెచ్ఎం ఆశారెడ్డి, ఉపాధ్యాయులు కవిత, రాజన్న, సిబ్బంది ఉన్నారు.

'చలో హైదరాబాద్' విజయవంతం చేయండి


మాట్లాడుతున్న గోట్ముకులే మధుకర్

బజార్‌హత్నూర్: ఎస్సీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోట్ముకులే మధుకర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాదిగ ఉద్యమ విద్యార్థి సంఘాల సభ్యులు, మహిళలు, యువకులు, మేధావులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో మండల కోకన్వీనర్ గోదుమాల అనిల్, నగేశ్, నాందేవ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయంలో యజ్ఞం


యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

ఆదిలాబాద్‌రూరల్: మౌని అమావాస్య సందర్భంగా బుధవారం మావల మండలంలోని నవశక్తి దుర్గామాత ఆలయంలో ఆలయ పూజారి కిషన్ మహరాజ్ ఆధ్వర్యంలో మహా యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమానికి ఆదిలాబాద్ పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ప్రజలందరికీ అమ్మవారి కృప కటాక్షం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం


అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్ యశోద

ఆదిలాబాద్‌టౌన్: వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని మహిళ సాధికార కేంద్రం కోఆర్డినేటర్ యశోద అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం బేటీ బచావో.. బేటీ పఢావో కార్యక్రమానికి సంబంధించి అవగాహన కల్పించారు. లింగ సున్నితత్వం, లింగ సమానత్వం తదితర అంశాల గురించి వివరించారు.

దరఖాస్తుల ఆహ్వానం

బోథ్: మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీజీటీ విభాగంలో ఇంగ్లిష్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సంగీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ తప్పని సరిగా ఉండాలన్నారు. మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.

ఇళ్లలోకి మురుగునీరు..!

- అనారోగ్యం బారిన పడుతున్న ప్రజలు
- శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతున్న ప్రజలు


మురుగునీటిని చూపిస్తున్న ప్రజలు

ఆదిలాబాద్‌రూరల్: డ్రెయినేజీలోని మురుగు నీటి ప్రవాహం సక్రమంగా ప్రవహించకుండా నిల్వ ఉంటే ఎంతో దుర్గంధపు వాసన వెదజల్లుతుంది. అలాంటిది రోజుల తరబడి మురుగు నీరు ప్రవాహం లేకుండా ఇంటి వద్దే నిల్వ ఉంటుంది. జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న ఆదిలాబాద్ రూరల్ మండలంలోని లాండసాంగ్వి గ్రామంలో కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండడంతో మురుగునీరు బయటకు పోవడం లేదు.

ఇళ్లలోకి మురుగు నీరు..

గత కొద్ది నెలల నుంచి ఆదిలాబాద్ నుంచి నిరాల గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అయితే ఆదిలాబాద్ నుంచి మండలంలోని లాండసాంగ్వి గ్రామం ప్రవేశం మార్గం వద్ద ఇళ్ల సమీపంలో మురుగు నీరు, వర్షపు నీరు వెళ్లేందుకు కల్వర్టు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. నిర్మాణ పనుల్లో కొంత మేరకు జాప్యం జరగడంతో అక్కడ కల్వర్టు నిర్మాణం ప్రారంభం కాలేదు. గతంలో ఉన్న మురుగు వెళ్లే పైపును తొలగించారు. ప్రస్తుతం మురుగు నీరు ప్రవాహించే పైప్‌లైన్ లేక పోవడంతో నీరంతా మడుగుగా మారి ఇండ్లలోకి

అనారోగ్యాల బారిన ప్రజలు..

మురుగు నీటి ప్రవాహం లేకపోవడంతో దుర్గంధపు వాసన వెదజల్లుతూ నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు తెలిసి ఉన్నప్పటికీ తాత్కాలిక పరిష్కరం చేస్తున్నారు కానీ శాశ్వతంగా పరిష్కరం చేయడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కరిస్తాం

లాండసాంగ్వి గ్రామంలోని పలు ఇళ్లలోని మురుగు నీరు ప్రవాహం లేదనే తమ దృష్టికి వచ్చింది. దీంతో సంబంధిత పంచాయతీ కార్యదర్శి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించాం. ప్రస్తుతం మురుగు నీరు ఇళ్లలోకి చేరకుండా తాత్కాలికంగా చర్యలు తీసుకున్నాం. త్వరలో శాశ్వత పరిష్కరం చేస్తాం.

– స్వప్నశీల, ఎంపీవో, ఆదిలాబాద్ రూరల్

సమస్యల పరిష్కారానికి కృషి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నేరడిగొండ: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఇస్పూర్, గోండుగూడ గ్రామస్తులు బుధవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తక్షణమే విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులను పిలిపించి గ్రామస్తుల ముందే సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

హెచ్ఈవోను సన్మానించిన ఎమ్మెల్యే

నేరడిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈవో పవార్ రవీందర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో హెచ్ఈవో రవీందర్‌ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.

యువకులు సన్మార్గంలో నడవాలి

బోథ్: యువత సన్మార్గంలో నడవాలని ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని ధన్నూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన ధన్నూర్ ఫ్రెండ్స్ యూత్ జట్టుకు ట్రోఫీతో పాటు నగదు అందజేశారు. యువతకు తన సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, బాపురెడ్డి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్: ఆదిలాబాద్ మున్సిపాలిటీలో విలీనమైన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీ, 170 కాలనీలలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. పలు కాలనీలలో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. కాలనీవాసులు తాము పడుతున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకువచ్చారని వెల్లడించారు. రూ.1.60 కోట్ల నిధులతో మున్సిపాలిటీ విలీన కాలనీల్లోని అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, బీజేపీ నాయకులు స్వామి రెడ్డి, అడేల్లు, కృష్ణ, యాదవ్, దారట్ల జీవన్, అశోక్ రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

బేల: రాష్ట్ర సంత్ తుక్‌డోజీ మహరాజ్ దేశ ప్రజల జాగృతి కోసం చేసిన కార్యక్రమాలు అనిర్వచనీయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ రామ మందిరం ప్రక్కన మైదానంలో వీర్ హనుమన్ భవ్య కంజరి మండలి బేల వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న భజన పోటీల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. దైనందిన జీవితంలో భజన చేయడం ఎంతో అవసరమన్నారు. ఉర్వతే సచిన్, వన్కర్ వెంకటేశ్, ఉర్వతే కిశోర్, నైతం పురుషోత్తం, వాసుదేవ్, గోడం విఠల్, పుసాం సుధాకర్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలి


ఎమ్మెల్యేకు కలిసిన గ్రామస్తులు

బజార్‌హత్నూర్: మండలంలోని గిరిజాయి గ్రామ పంచాయతీ పరిధిలోని ఉమార్డ(బి) గిరిజన గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఉమార్డ గ్రామస్తులు బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను నేరడిగొండలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి రోడ్డు లేదని, పంట భూములకు సాగు నీరు అందించేందుకు 3 ఫేస్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ నిధులు వచ్చే వరకు తాత్కాలికంగా మొరం రోడ్డును సొంత ఖర్చులతో వేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోయం చందు, సుధాకర్, నాగోరావ్, పరమేశ్వర్, సురేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవ సంబురాలు


సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని వాఘాపూర్, ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పిప్పల్‌ధరి గ్రామాలలో ప్రజాపాలన విజయోత్సవ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాఘాపూర్‌లో ఎడ్ల బండి నడిపి గ్రామస్తులను ఉత్సాహ పరిచారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజాపాలన నడుస్తుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ అవినీతి బాగోతం ఆదిలాబాద్ ప్రజలందరికీ తెలుసన్నారు. కార్యక్రమంలో నాయకులు గిమ్మ సంతోష్ రావు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, దర్శనాల ఏవన్, మర్సుకోల సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

'అవార్డులు పార్టీకి సంబంధించినవి కాదు'


మాట్లాడుతున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: పద్మశ్రీ అవార్డులు పార్టీలకు సంబంధించినవి కావని, జాతీయ అవార్డులని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించారు. గద్దర్ లాంటి వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని మండిపడ్డారు. బండి సంజయ్ గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇచ్చేది లేదని చెబుతుండగా, బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ మరో రకంగా మాట్లాడుతున్నారని అన్నారు. బీజేపీలో నాయకుల మధ్య సఖ్యత లేదని, వారి మధ్య విభేదాలు బయట పడుతున్నాయన్నారు. గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, సతీష్, దేవిదాస్, తిరుపతి, ఆసిఫ్, అశోక్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


క్షీరాభిషేకం చేస్తున్న శ్రీనివాసరెడ్డి

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. జైనథ్ మండలంలోని పిప్పర్‌వాడ గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబురాల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, పదేళ్ల నుంచి బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఒక్క ఇల్లు మంజూరు చేయలేకపోయిందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు గిమ్మ సంతోష్ రావు, అల్లూరి అశోక్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, అడ్డి రూకేష్ రెడ్డి, ముడుపు ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిష్ట రెడ్డి, ఉష రెడ్డి, అల్లూరి భూమారెడ్డి, గడ్డం జగదీష్ రెడ్డి, మునిగేల విఠల్, దీపక్ రావు, ముత్యాల నిఖిలేష్, నర్ర విఠల్, తదితరులు పాల్గొన్నారు.

'కార్మికులను ఇబ్బంది పెడితే సహించం'


సమస్యలు తెలుపుతున్న కార్మికులు

నేరడిగొండ: వేతనాల్లో కోత పేరిట టోల్‌ప్లాజా కార్మికులను కాంట్రాక్టర్ ఇబ్బంది పెడితే సహించమని బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ హెచ్చరించారు. బుధవారం నేరడిగొండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టోల్‌ప్లాజా కార్మికులు సాబ్లే సంతోష్ సింగ్‌ను కలిసి వారి సమస్యలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ ఎల్లప్పుడూ టోల్‌ప్లాజా కార్మికులకు అండగా ఉంటుందని, అధైర్యపడొద్దన్నారు. టోల్‌ప్లాజా కాంట్రాక్టర్ తన వైఖరిని మార్చుకుని యథావిధిగా జీతాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాక్రే శేఖర్, రాజేందర్ రెడ్డి, దీపక్, రాజేశ్వర్, మనోజ్, నక్క లక్ష్మణ్, గోవన్ సింగ్, కార్మికులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా ఆటోలు నడిపితే చర్యలు

బోథ్: లైసెన్స్‌లు లేకుండా, ఆటోలకు సంబంధించిన ధ్రువపత్రాలు లేకుండా ఆటోలు నడిపితే చర్యలు తీసుకుంటామని బోథ్ సీఐ వెంకటేశ్వర రావు, ఎస్సై ప్రవీణ్ కుమార్‌లు అన్నారు. బుధవారం ఆటో డ్రైవర్లు, ఓనర్లతో సమావేశం నిర్వహించారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణీకులను తీసుకెళ్లవద్దని సూచించారు. నియమ నిబంధనలను వివరించారు. కార్యక్రమంలో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ పట్టణంలోని రణదీవేనగర్‌కు చెందిన పొట్టిపెల్లి పద్మజ వెంకటేశ్‌కు సంబంధించిన ఇల్లు ఇటీవల ప్రమాదవశాత్తు దగ్ధమైంది. దీంతో మేరు సంఘంతో పాటు బీసీ సంఘం తరుపున వారికి రూ.38,810 నగదును బుధవారం బీసీ సంక్షేమ సంఘ భవనంలో అందజేశారు. నాయకులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, ఎన్నావార్ రాజు, మ్యాకల అశోక్, కన్నం మోహన్ బాబు, సామల ప్రశాంత్, దొడ అశోక్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు తరలిరండి


మాట్లాడుతున్న సభ్యులు

బోథ్: బోథ్ పట్టణంలో సినిమా టాకీస్ ఆవరణలో గల శ్రీ కొట్టాల పోచమ్మ దేవాలయంలో కొట్టాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు ప్రజలు తరలిరావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. గురు, శుక్ర, శనివారల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భక్తులు అత్యధిక పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

బోథ్: సోనాల మండలానికి చెందిన పలువురు ఆదివాసీ నాయకులు బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ప్రజలకు మేలు చేసే పథకాలైన రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారని అన్నారు.

బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడిగా భీంరావ్ పాటిల్

బోథ్: బోథ్, సోనాల మండలాలకు బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడిగా సొనాల గ్రామానికి చెందిన భీంరావ్ పాటిల్ నియమించినట్లు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయనను శాలువాతో సత్కరించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మునేశ్వర్ సోమన్న, తదితరులు ఉన్నారు.

డిగ్రీ అడ్మిషన్లపై అవగాహన

నార్నూర్: ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్లపై కళాశాల యాజమాన్యం బుధవారం నార్నూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాలలు, ఏకలవ్య జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫిజికల్ డైరెక్టర్ అనిత, రాణి, శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందాలన్నారు.

విద్యార్థులు కష్టపడేతత్వం అలవర్చుకోవాలి


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

ఉట్నూర్‌రూరల్: విద్యార్థులు కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాలలో, లాల్ టేక్డిలోని గిరిజన సంక్షేమ కళాశాలతో పాటు యేంద గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో నూతన అదనపు గదులు, వంట గదుల భవన నిర్మాణాలకు ఎంపీ గోడం నగేశ్‌తో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

భైరందేవ్, మహాదేవ్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

బేల: మండలంలోని సదల్‌పూర్ భైరందేవ్, మహాదేవ్ ఆలయాల జాతర ముగింపు పురస్కరించుకుని బుధవారం ఆదిలాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి సందర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, సవాపురే విలాస్, వాంఖడే వామన్, సామ రూపేష్‌రెడ్డి, రాంరెడ్డి, జగదీష్‌రెడ్డి, సంజయ్, శంకర్ పాల్గొన్నారు.

ప్రముఖుల ప్రత్యేక పూజలు..

మండలంలోని సదల్‌పూర్ గ్రామ శివారులోని భైరందేవ్, మహాదేవ్ ఆలయాలను బుధవారం జిల్లా సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్‌రెడ్డి సందర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట నాయకులు సుశాంత్‌రెడ్డి, సాయికిరణ్, దినేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నూనె గింజల సాగు లాభదాయకం


నువ్వుల విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు

సిరికొండ: వ్యవసాయంలో నువ్వుల పంట లాభాయకమైన పంట అని వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. బుధవారం మండలంలోని రిమ్మ గ్రామ పంచాయతీ పరిధిలోని రాజంపేట్ గ్రామంలో ట్రైబల్ సబ్‌ప్లాన్‌లో భాగంగా గిరిజన రైతులకు నువ్వుల విత్తనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు డా.పదజ, బలరాం, శ్రీధర్, అనిత మాట్లాడుతూ.. వేసవిలో నువ్వు పంట వేసుకోవాలన్నారు. సాగు, యాజమన్యం, సస్యరక్షణ చర్యలు, జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, మండల వ్యవసాయాధికారి శ్రద్ధ, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, రోషిణి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కుంభమేళా జలం పంపిణీ అభినందనీయం


భక్తులకు జలాన్ని అందిస్తున్న డీఎస్పీ

ఆదిలాబాద్: మహా కుంభమేళా త్రివేణి సంగమ పవిత్ర జలాన్ని సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం గొప్ప విషయమని డీఎస్పీ జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులకు పవిత్ర గంగాజలాన్ని పంపిణీ చేశారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్న సమితి సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్, సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, మాధవ్, సూర్యకాంత్, వామన్, కందుల రవీందర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని మహా గణపతి దేవాలయంలో మహా కుంభమేళా పవిత్ర త్రివేణి సంగమ జలాన్ని ఆలయ కమిటీ సభ్యులు బుధవారం భక్తులకు పంపిణీ చేశారు. మహా కుంభమేళాకు వెళ్లలేని వారిని దృష్టిలో ఉంచుకొని త్రివేణి సంగమ జలాన్ని భక్తులకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకుడు, భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

క్యాలెండర్ ఆవిష్కరణ

కైలాస్‌నగర్: మండల వ్యవసాయాధికారుల సంఘం జిల్లా శాఖ, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్లను కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రి అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బండ శ్రీను, తిరుపతి, రవి, జ్యోతి, సంతోష్, జ్ఞానేందర్ పాల్గొన్నారు.

అన్నదానం

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లలో బుధవారం తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు అన్నదానం నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు బండ అనిల్ కుమార్, రవి, రాజు, సునీల్, రవీందర్, సుమంత్, నరేశ్, మల్లికార్జున్, శివమణి పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

నేరడిగొండ: తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను బుధవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.